

తెలంగాణ ఉద్యమంలో
కవుల పాత్ర గొప్పది


- సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి
- ప్రముఖ పరిశోధకుడు కపిలవాయికి ఘన సన్మానం
- జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం
- కవితాగానం చేసిన 101 మంది

16

జ్యోతి వెలిగించి కవి సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న నందిని సిధారెడ్డి

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



నాగర్‌కర్నూల్

సోమవారం 21, ఆగస్టు 2017 | పేజీలు 16





ఇక్కడ వెలవెల
అక్కడ కళకళ


- ఆల్మట్టి డ్యాంలో పూర్తి స్థాయిలో నీరు
- ఆహ్లాదాన్ని పంచుతున్న పార్కు
- జూరాలకు విడుదల చేయని కర్ణాటక
- పెండింగ్‌లో పార్కు నిర్మాణ ప్రతిపాదనలు

ఆల్మట్టి డ్యాం నీటితో కళకళలాడుతున్నా జూరాలకు మాత్రం విడుదల చేయడం లేదు. దీంతో తాగు, సాగు నీటి కోసం ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పడ్డాయి. అలాగే అక్కడ ఉన్న పార్కు పర్యాటకులను ఆకట్టుకుంటుండగా ఇక్కడ మాత్రం ముళ్ల చెట్లకే పరిమితమైంది. ఆల్మట్టి వద్ద ఉన్న పార్కు బృందావన్ గార్డెన్ ను తలపిస్తుండగా ఇక్కడ మాత్రం నీళ్లు లేక, పర్యాటకులకు సరైన సౌకర్యాలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

మధ్య పేజీల్లో..



నిండు కుండలా కళకళలాడుతున్న కర్ణాటకలోని ఆల్మట్టి జలాశయం ; ఆల్మట్టి ప్రాజెక్టు వద్ద బృందావన్ గార్డెన్ ను తలపిస్తున్న పార్కు (వృత్తంలో)



ఆల్మట్టి పార్కులోని భవనం



నీరు లేక వెలవెలబోతున్న గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టు ; ప్రాజెక్టు వద్ద పార్కు కోసం కేటాయించిన స్థలం (వృత్తంలో)

ప్రతి ఎకరాకు సాగు నీరు

- పాలమూరు ఎత్తిపోతలపై అనవసర రాద్ధాంతం
- ప్రతి జిల్లాలో కోటి మొక్కలు
- ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం
- గ్రామంలో సీసీ రోడ్ల ఏర్పాటుకు చర్యలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి
- జకినాలపల్లిలో అభివృద్ధి పనుల ప్రారంభం

16



ఊర్కొండ మండలం జకినాల పల్లిలో మొక్క నాటుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

ప్రజలు కోరుకున్న..

3

సామాజిక తెలంగాణ కావాలి



- టీమాస్ నాయకత్వాన చరిత్రను తిరగరాయాలి
- ప్రజా గాయకుడు గద్దర్ పిలుపు
- కొట్లాడి తెచ్చుకున్నా కోర్కెలు తీరడం లేదు
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీర భద్రం
- ఉర్రూతలూగించిన కళా ప్రదర్శనలు



జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీమాస్ ఆవిర్భావ సభలో సంఘీభావం తెలుపుతున్న నేతలు

జైపాల్‌కు మతి భ్రమించిందా?

- మాడ్గుల ఎంపీపీపై టీఆర్‌ఎస్ నాయకుల ఆగ్రహం



విలేకరుల మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

కల్వకుర్తి అర్బన్: మాడ్గుల ఎంపీపీ జైపాల్‌నాయక్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు ధ్వజమెత్తారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డిని విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆదివారం కల్వకుర్తిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కల్వకుర్తి ఎంపీపీ లంకాల రామేశ్వరమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గిరి పర్వతాలు, కల్వకుర్తి నగర పంచాయతీ కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, లక్ష్మి, సీత్య నాయక్, జూపల్లి సర్పంచ్ చందునాయక్, జీడిపల్లి సర్పంచ్ బీమ్లా నాయక్, కుర్మిద్ద సర్పంచ్ దామోదర్‌గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉన్నత లక్ష్యం కోసం రాజకీయల్లోకి వచ్చిన కసిరెడ్డి గిరిజన తండాల్లో రోడ్ల నిర్మాణం కోసం రూ.14కోట్లు మంజూరు చేయించారని, కేఎల్ఐ 29వ ప్యాకేజీ పనులతో పాటు మాడ్గుల మండలం నాగిళ్ల వరకు సాగునీరు అందించేందుకు కసిరెడ్డి కృషి చేస్తున్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం ఆరోపణలు చేయడం తగదని, జైపాల్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ఎమ్మెల్సీకి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే వంశీపై విమర్శలు మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కల్వకుర్తి అర్బన్: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి కోరుతుంటే... ఆయనపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి జగన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పవన్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డిలు ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రాంమోహన్‌రెడ్డిలు ఎమ్మెల్యే వంశీపై ఆరోపణలు చేయడాన్ని ప్రజలెవరూ హర్షించరన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా డిండి నుంచి కాకుండా వేరే ప్రధాన కాల్వ ద్వారా నీటిని తీసుకెళ్లాలని వంశీచంద్‌రెడ్డి కోరుతున్నారని తెలిపారు. ఆయన విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్, జగదీష్, షాకేర్ పాల్గొన్నారు.

కపిల్ చిట్‌ఫండ్ రికవరీ సభ్యులపై కేసు

కల్వకుర్తి అర్బన్: బలవంతపు వసూళ్లకు పాల్పడితే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవని కల్వకుర్తి ఎస్ఐ డి.జలంధర్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పట్టణానికి చెందిన నర్సింహ అనే వ్యక్తి వద్ద కపిల్ చిట్‌ఫండ్స్ రికవరీ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు చేస్తుండటంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు చిట్‌ఫండ్ రికవరీ టీం సభ్యులు వెలేందర్‌రెడ్డి, రాములుతో పాటు మరో ముగ్గురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతూ... ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తే.. సహించేది లేదని పేర్కొన్నారు.

నేడు కల్వకుర్తిలో పీస్ సమావేశం

కల్వకుర్తి అర్బన్: పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం సాయంత్రం 4.30 గంటలకు పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్ఐ జలంధర్‌రెడ్డి తెలిపారు. సమావేశానికి డీఎస్పీ పి.రమాకాంత్‌రావు, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, ఇతర అధికారులు, కౌన్సిలర్లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించే ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, హిందు, ముస్లింలు, గణేష్ మండపాల నిర్వాహకులు హాజరుకావాలని కోరారు.

వృద్ధాప్యం.. కావద్దు శాపం

- వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టం
- నేడు వృద్ధాప్య దినోత్సవం

బిడ్డకు చిన్నదెబ్బ తగిలితేనే తల్లడిల్లే అమ్మ... పిల్లలు జీవితంలో ఎక్కడ వెనుకబడతారోనని పరితపించే నాన్న. ఇలా తమ కడుపున పుట్టిన వారి కోసం సర్వస్వాన్ని అర్పించిన తల్లిదండ్రులకు వృద్ధాప్యం శాపంగా మారుతోంది. కన్నబిడ్డల నిరాదరణకు గురై అందరూ ఉన్నా అనాథలుగా మిగులుతున్నారు. కన్నీటిని పంటి బిగువన దిగమింగి జీవిత చరమాంకాన్ని కష్టంగా నెట్టుకొస్తున్నారు.. కొందరు స్వచ్ఛంద సంస్థల నీడన చేరి కాలం వెల్లదీస్తున్నారు. ఇంతటి కష్టం ఎవరికీ రారాదని కోరుకుంటున్నారు.



బిజినేపల్లి ప్రశాంత నిలయంలో జీవనం సాగిస్తున్న వృద్ధులు

బిజినేపల్లి: వృద్ధుల కోసం స్వచ్ఛంద సంస్థలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వం కూడా వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు, చట్టాలు అమలు చేస్తున్నది. పెద్దల మాట చద్దన్నం మూటఅని చిన్ననాడు చదువుకున్నాము. కానీ మనకు చదువు, సంస్కారం, సంస్కృతిని నేర్పినవారిని మన నిండు జీవితానికి కారణమైన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్నాము. జీవిత చరమాంకంలో వారిని భారంగా భావించే బిడ్డలు పుట్టనేమి.. గిట్టనేమి. అనాథలుగా మారిన వృద్ధులు వృద్ధాశ్రమంలో మలి దశలో అల్లాడిపోతు న్నారు. వారిని కంటికిపాపలా చూసుకోవాల్సిన బాధ్యత ఉన్నా ఆ బాధ్యతను నిర్వర్తించడంలో బిడ్డల నిర్లక్ష్యం ఎంతో కనిపిస్తున్నది. అందుకే వృద్ధాప్యం ఎవరికీ శాపం కారాదు. వృద్ధులు దైవ సమానులు, వారి చూపిన సన్మార్గంలో నడుస్తూ, వారి నిండు జీవితంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుంచుకోవాలి. కొంత మంది తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్నారని గుర్తించిన ప్రభుత్వం చట్టపరంగా వృద్ధుల హక్కు కల్పించింది. వారికోసం ప్రత్యేకంగా చట్టాన్ని రూపొందించింది.

ప్రత్యేక డిపాజిట్ పథకాలు

వృద్ధుల కోసం ప్రత్యేకంగా బ్యాంకులు, తపాలాసంస్థలు డిపాజిట్ పథకాలను అమలు చేస్తున్నాయి. సాధారణ ప్రజలు తమ సొమ్మును బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకుంటే 7.2 శాతం వడ్డీని అందిస్తున్నాయి. వృద్ధులకు మాత్రం 7.7 శాతం వడ్డీగా ఇస్తున్నాయి. కొన్ని బ్యాంకులు సీనియర్ సిటిజన్లకు ఆకర్షణీయమైన పథకాలను అమలు చేస్తున్నాయి. సీనియర్ సిటిజన్లు తాము డిపాజిట్ చేసుకున్న సొమ్ముపై నెలనెలా వారి ఖర్చుల కోసం వడ్డీని పొందే అవకాశం ఉంది.

సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007

సీనియర్ సిటిజన్ యాక్ట్‌ను 2007లో ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం తల్లిదండ్రులు తాతలు, నాన్నమ్మ, అమ్మమ్మలను నిర్లక్ష్యం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవచ్చు. వృద్ధులకు వారికి నెలకు అవసరమైన భత్యాన్ని కోర్టు ద్వారా ఇప్పించడానికి మెయింటెనెన్స్ కేసును నమోదు చేయ్యొచ్చు. 125 సీఆర్‌పీసీ ప్రకారం ఎవరైనా కుటుంబసభ్యులు తమ కుటుంబంలోని వృద్ధులను సంరక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రతి నెలా భత్యం చెల్లించడానికి నిర్దేశించిన సెక్షన్ ఇది. వృద్ధులు వ్యాధుల బారినపడితే రోజువారి మందులు, ఆహారం కోసం ఇతర ఖర్చుల కోసం తమ కుటుంబసభ్యుల నుంచి భత్యం పొందడానికి మెయింటెనెన్స్ కేసును నమోదు చేయ్యొచ్చు. ఇప్పటివరకు జిల్లాలో అనేక ఫిర్యాదులు అందగా కౌన్సెలింగ్ ద్వారా పోలీసులు వృద్ధుల సమస్యలను పరిష్కరించారు.

సెల్ఫ్ ఫెన్షన్ స్కీం, ఆసరా పెన్షన్

బ్యాంకు ఖాతాదారులు తమ వృద్ధాప్యంలో తమకు ప్రతినెలా పెన్షన్ లభించేలా సెల్ఫ్ ఫెన్షన్ స్కీంలో సభ్యత్వం పొందవచ్చు. యుక్త వయసు నుంచే ప్రతినెలా కొంత మొత్తం జమ చేసుకుంటే 50 నుంచి 60 ఏళ్లు నిండిన తర్వాత ప్రతి నెలా పెన్షన్ పొందే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 65 ఏళ్లు నిండిన వృద్ధులకు ఆసరా పెన్షన్ పథకం అమలు చేస్తోంది. వృద్ధులకు నెలనెలా వెయ్యి రూపాయల పింఛన్ ఇస్తోంది.

గుర్తుకొస్తున్నాయి..

- కల్వకుర్తి జెడ్పీ హెచ్ఎస్‌లో అపూర్వ సమ్మేళనం
- 40 ఏళ్ల క్రితం చదివిన 300 మంది ఒకచోట కలయిక
- గత స్మృతులను గుర్తు చేసుకున్న విద్యార్థినులు



అపూర్వ సమ్మేళానానికి హాజరైన పూర్వ విద్యార్థినులు



మిత్రులతో ఆనందాన్ని పంచుకుంటున్న డాక్టర్ ధ్యాప విజితారెడ్డి

కల్వకుర్తి అర్బన్: 40 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారు తమ అప్యాయతలు పంచుకోవడానికి కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వేదికైంది. పాఠశాలలో 1977, 78, 79 సంవత్సరాలతో పాటు 1990 వరకు పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సుమారు 300 మంది విద్యార్థినులు హాజరై తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 1977లో పదో తరగతి చదివిన బీ.అరుణ, జీ.అరుణ, 1978లో పదో తరగతి పూర్తి చేసిన ప్రేమలత, 1979లో ఎస్సెస్సీ పూర్తి చేసుకున్న సావిత్రి, విశ్వరూపలు తాము చేస్తున్న ఉపాధ్యాయ వృత్తిలో అనుభవాలను పంచుకున్నారు. మిత్రుల యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. ఇదే పాఠశాలలో 1990లో ఎస్సెస్సీ పూర్తి చేసి ప్రస్తుతం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న ధ్యాప విజితారెడ్డి సమేళనానికి హాజరై మిత్రులందరి యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గురువులు చెప్పిన చదువువల్లే నేడు ఉన్నత స్థానంలో ఉన్నామని, వారికి గురుపూజోత్సవాన్ని నిర్వహించాలనే సంకల్పంతో అందరం ఒకచోట కలిశామని పేర్కొన్నారు. వివిధ వృత్తుల్లో ఉన్న వందలాది మంది విద్యార్థినులు రావడంతో సందడి నెలకొంది.

విద్యాభివృద్ధికి కృషి చేయలే

- కొల్లాపూర్‌లో సాంకేతిక కళాశాల ఏర్పాటు చేయాలి
- టీఎన్‌ఎక్స్ వీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మురళీధర్ గుప్త



సమావేశంలో మాట్లాడుతూన్న మురళీధర్ గుప్త

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ నియోజ కవర్గంలో విద్యాభివృద్ధి కోసం ఇక్కడి నాయకులు కృషి చేయలేదని తెలంగాణ నవ నిర్మాణ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మురళీధర్ గుప్త ఆరోపించారు. ఆదివారం కొల్లాపూర్‌లోని అర్‌అండ్‌బీ అతిధిగృహ ఆవరణంలో ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్‌లో రాజుల కాలంలోనే విద్యాభివృద్ధి జరిగిందని, రాజకీయ నాయకుల కాలంలో అభివృద్ధి జరగలేదన్నారు. కొల్లాపూర్‌లో 50 శాతంలోపే విద్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర తెలంగాణలో పాలిటెక్నిక్ కళాశాలలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కానీ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒక పాలిటెక్నిక్ కాళశాల కుడా లేద న్నారు. సాంకేతిక విద్యా అభివృద్ధి చెందుతనే యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అందుకే కొల్లాపూర్‌లో సాంకేతిక కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ వనపర్తి జిల్లా చైర్మన్ ఎం.వేణుగోపాల్ నాయడు, డీటీఎఫ్ అధ్యక్షుడు కె.యేసెప్, తెలంగాణ నవనిర్మాణ వేదిక జిల్లా అధ్యక్షుడు మునికుమార్, నాయకులు ప్రవీణ్ కుమార్, రాంచందర్, సత్యం, ఎండి.మహబుబ్, మల్లేష్, రాంబాబు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ కావాలి

- ప్రజా గాయకుడు గద్దర్



సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

నాగర్‌కర్నూల్ అర్బన్: నాలుగున్నర కోట్ల ప్రజలు కోరుకున్న సామాజిక తెలంగాణ కావాలని ప్రజాగాయకుడు గద్దర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీమాస్ జిల్లా ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ ఆమరుల త్యాగ ఫలితంగా సాధించిన తెలంగాణ దోపిడీ దొంగల పాలిట వరంగా, ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. ఏడు దశాబ్దాల కాలంగా పాలకుల చేతులలో పావులుగా మారిన తెలంగాణ ప్రజల బతుకుల మారలేదన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులను, వారి కుటుంబాలను, ప్రజలను కేసీఆర్ ప్రభుత్వం మాటల గారడీలతో మాయచేస్తు కాలం వెల్లదీస్తోందన్నారు. దళితుల భూపంపిణీ, గిరిజన మైనార్టీ, బీసీ కులాలకు లబ్ధి చేకూరుస్తామని ఆశచూపి ఆగం చేస్తున్నారని అన్నారు. ధన, కుల రాజకీయలతో పార్టీలు మారుతున్నారు కాని మనుషుల తత్వం మారడం లేదన్నారు. దళితులను, గిరిజనులను, బీసీలతో అనగదొక్కుతూ తమకు మొక్కేలా చేస్తూ, మహిళలను ఆటవస్తువులుగానే చూస్తూ అధికారం చెలాయిస్తున్న నేతల తలరాతలు మార్చేలా చైతన్యం కావాలని పిలుపు నిచ్చారు. స్వరాష్ట్రం సాధించుకున్నా తిరిగి పోరాటం చేయాల్సి వస్తుందని ప్రజలు అనుకోలేదన్నారు. మలిదశ పోరాటం టీమాస్ రూపంలో నాయకులు తెరలేపడం మంచి పరిణామమన్నారు. తన అటపాటలతో కాళాకారుల బృందంతో ఆయన అలరించారు.



అమరులకు నివాళులర్పిస్తున్న కళాకారులు

కొట్లాడి తెచ్చుకున్నా..

- సీపీఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల కోర్కెలు తీరడం లేదని, మనమంతా ఆశించిన సామాజిక తెలంగాణ సాధించేందుకు ప్రజలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రజలకు పిలుపునిచ్చారు. టీమాస్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రసంగిస్తూ స్వరాష్ట్రం రావాలని ఆత్మ బలిదానాలు, నిరంతర పోరాటాలతో రాష్ట్రం సాధించుకున్నా ప్రజల బతుకుల బాగుపడ లేదన్నారు. రాష్ట్రం సాధించి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా ఎలాంటి ప్రగతికి నోచుకోకపోవడం దరుదృష్టకరమన్నారు. దళితులకు, పేద ప్రజలకు భూములిస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న భూములను లాక్కున్నారన్నారు. దశాబ్దాల తరబడి సాగుచేసుకుంటున్న గిరిజనుల, దళితుల ఇతర కులాలకు చెందిన పోడు భూములను తీసు కోవడమే కాక, ఒక అడుగు ముందుకేసి ప్రాజెక్టులు, రిజర్వాయర్ల పేరుతో రైతుల భూములను లాక్కుని దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామని వాగ్దానాలు చేసి కోర్టులు కొట్టిపారేసే నిర్ణయాలు చేస్తూ నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 14 నియోజకవర్గాలు ఉంటే అందులో పది మంది రెడ్డి సామాజిక వర్గం ఎమ్మెల్యేలు ఉండగా ఇద్దరు మాత్రమే దళిత సామజిక వర్గానికి చెందిన వారు ఉండటం అంటే ఎంతటి సామ జిక పాలన సాగుతుందో అర్థమవుతోందన్నారు.

ప్రజల అభివృద్ధికి ఆటంకంగా మారిన ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకే టీమాస్ ఏర్పడిందన్నారు. కులాల అంతరాలు చెరిపివేసే సమానత్వాన్ని సాధించేందుకు టీమాస్ ఉద్యమానికి తెరలేపిందన్నారు. ఒక కులం వాడు ఎమ్మెల్యే అయ్యిండు ఇక ఆసామాజిక వర్గం అభివృద్ది సాధించినట్లే అంటూ ప్రజలను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని అన్నారు. ఒక వ్యక్తి అభివృద్ధి సాధిస్తే ఆ కులం అభివృద్ధి సాధించినట్లు కాదన్నారు. అందరూ అభివృద్ధి చెందితేనే సామాజిక అభివృద్ధి సాధించినట్లన్నారు. భ్రమలు వీడి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి సాధించేందు కోసం పార్టీలకతీతంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఉద్యానవన రంగంలో ప్లాస్టిక్ వినియోగంపై శిక్షణ



ప్లాస్టిక్ వినియోగంపై డీలర్లకు వివరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేతలు

నాగర్‌కర్నూల్ వ్యవసాయం : పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉద్యానవన రంగాల్లో ప్లాస్టిక్ వినియోగంపై ప్రేసిషన్ ఫార్మింగ్ డెవలప్ సెంటర్ శాస్త్రవేత స్వాతి ఇన్‌పుట్ డీలర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హరిత గృహాలు, షెడ్‌నెట్ గృహాలు, ప్లాస్టిక్ టన్నెల్స్, బిందు సేద్యం, తుంపర సేద్యం, ప్లాస్టిక్ మల్చింగ్, వ్యవసాయం కుంటల అడుగు, ప్లాస్టిక్ షీట్ పరుచుట గురించి డీలర్లకు వివరించారు. సబ్సిడీ వివరాలు, క్షేత్ర సందర్శనలో డ్రిప్ ఇరిగేషన్, ఫర్టిజేషన్, మల్చింగ్‌లను డీలర్లకు చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో శివరాజప్ప, కేవీకే సిబ్బంది, భీంరాజ్ శేఖర్‌లు, డీలర్లు పాల్గొన్నారు.

అధునిక వ్యవసాయపై అవగాహన

తిమ్మాజిపేట: మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామంలో రావెప్ విద్యార్థులు రైతులకు ఆదునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు పాత పద్ధతులను వదిలిపెట్టి అధునిక వ్యవసాయపద్ధతులను అవలంభించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వరి నాట్లు ఏలా వేయాలి, అలా నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. వరి నాట్లు వేసేటప్పుడు ప్రతి 2మీటర్లకు 20 సెం.మీ చొప్పున కాలి బాటలు తీయడం మరువకూడదన్నారు. .వీటి వల్ల సాగునీటి వినియోగ సామార్థ్యం పెరుగుతుందని వివరించారు. పంటకు తగినంత గాలి, వెలుతురు, సూర్య రశ్మి లభించి చీడ పీడలు, బూడిదరంగు దోమ, దీపపు పురుగుల బారి నుండి పంట రక్షించబడుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో సర్పంచ్ అనిత, రావేప్ విద్యార్థినులు శ్వేత, కావ్య, శశ్రిపియ, అనురూప, రోజా, ఖుష్బు, రైతులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.


-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాముకాటుతో ఇద్దరి మృతి

- అన్నదమ్ముల మరణంతో నర్సింగాపురంలో విషాదచాయలు



పాముకాటుతో చనిపోయిన హరికృష్ణ



మహేష్ మృతదేహం

మదనాపురం: పాముకాటుకు గురై అన్నదమ్ములు మరణించిన సంఘటన వనపర్తి జిల్లా మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామాకి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 4, 3వ తరగతులు చదువుతున్నారు. వారి తల్లిదండ్రులు ఆశన్న, ఈశ్వరమ్మ బతుకుదెరువు కోసం వలస వెళ్లడంతో నాయనమ్మ దగ్గరే ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి హరికృష్ణ తనకు పాము కాటు వేసిందని బాబాయికి చెప్పాడు. దీంతో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి అక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని ఆటోలో ఇంటికి ఉదయం 4కు తీసుకురాగా మహేష్ నోటినుంచి కూడా నురుగు వస్తుండడంతో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఉదయం 7కు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గ్రామానికి చేరుకున్నారు. ఉన్న ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆ తల్లిదండ్రులు కలలుగన్నారు. అన్నదమ్ములిద్దరూ ఒకేసారి పాముకాటుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. వారి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

సంఘటన స్థలానికి చేరుకున్న తహసీల్దార్ సింధూజ వారికి భూమి, ఇల్లు లేకపోవడంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కలెక్టర్ శ్వేతామహంతి ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి రూ. 75వేల చొప్పున రూ.లక్షా, 50 వేల సహాయం ప్రభుత్వం తరపున అందిస్తామని తహసీల్దార్ తెలిపారు. తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం రూ.5వేలు అందజేశారు.

ఎమ్మెల్యే, నాయకుల పరామర్శ

ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వ్యక్తిగతంగా రూ. 10వేలు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ప్రభుత్వ ఎక్స్‌గ్రేషయాను త్వరగా అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డోకూర్ పవన్‌కుమార్ రెడ్డి రూ. 10వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. పరామర్శించిన వారిలో టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీల మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, ఉమామహేశ్వర్‌రెడ్డి, భీంరెడ్డి, ప్రశాంత్, విజయేందర్‌రెడ్డి, వెంకటనారాయణ, జగదీష్, డాక్టర్ మోహన్ తదితరులు ఉన్నారు.

పాలమూరు ఎత్తిపోతల సాధనకు పార్టీలకతీతంగా పోరాటం

- పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, సీపీఎం, సీపీఐ నాయకులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు

షాద్‌నగర్‌టౌన్: పాలమూరు జిల్లా వాసుల గొంతు ఆరిపోకుండా.. రైతులకు సాగునీరందే విధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల సాధనకు పార్టీలకతీతంగా ఉద్యమిద్దామని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి పిలుపునిచ్చారు. పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ శివదత్తా గార్డెన్స్‌లో ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, సీపీ ఎం, సీపీఐ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రచారోద్యమ కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం రాఘవాచారి మాట్లాడుతూ నీళ్లు.. నిర్వాసితుల కోసం గత కొన్నేళ్ళుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం లో చలనం లేదన్నారు. నల్గొండ జిల్లాకు న్యాయం చేస్తూ పాలమూరు జిల్లాకు మాత్రం ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా జూరాల ప్రాజెక్ట్ నుంచి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఫేజ్-1గా చేపట్టాలని, శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్-2గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగం చేసి భూముల ముంపు నివారించి రైతులకు కాపాడాలని డిమాండ్ చేశారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలించే పథకాన్ని వెంటనే ఆపాలని అన్నారు. చేవెళ్ళ నుంచి గోదావరి నీటిని షాద్‌నగర్ నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లికి తీసుకురాగల అవకాశాలను పరిశీలించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడతూ ప్రభుత్వం కృష్ణా, గోదావరి నీటిని అధికంగా నల్గొండ జిల్లాకు అందించేలా కృషి చేస్తున్నదని, వెనుకబడిన పాలమూరు జిల్లా రైతుల గోసను దృష్టిలో ఉంచుకుని పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10వేల కోట్లతో పూర్తయ్యే ఈ పథకం సర్వే నిమిత్తం 6వేల కోట్లను విడుదల చేసిందని గుర్తుచేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు జిల్లాను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.రాజు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బుద్దుల జంగయ్యలు మాట్లాడారు. సమావేశంలో వేదిక రాష్ట్ర కోశాధికారి టీజీ. శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్, వైస్ ఎంపీపీ నరెందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, యాదవాచారి, బాబర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేరోజు మూడిళ్లలో చోరీ


- 6 తులాల బంగారం, రూ.15 వేల నగదు అపహరణ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ

అచ్చంపేట అర్బన్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని టీచర్స్‌కాలనీలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి బందగి ఇంట్లో అద్దెకుంటున్న రాజేందర్, గోపాల్, పక్కనే ఉన్న మల్లికార్జున్ ఇళ్లల్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సీఐ రామకృష్ణ, ఎస్సై అనుదీప్‌ల వివరాల ప్రకారం ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్ళడంతో దొంగలు ఇళ్ల తాళాలు పగలకొట్టి ఆర్టీసీ కండక్టర్‌రాజేందర్ ఇంట్లో బీరువా పగలకొట్టి 3 తులాల బంగారం, రూ. 15 వేల నగదు అపహరించారు. అదే భవనంలో గోపాల్ అనే వ్యక్తి బంధువుల ఇంటికి వెళ్ళడంతో దాంట్లో చొరబడి 2 తులాల బంగారు ఆభరణం, పక్కనే ఉన్న మల్లికార్జున్ ఇంట్లో బంగారు ఆభరణంను అపహరించారు. ఆదివారం ఉదయం అది గమనించిన ఇంటి యజమాని బందగి అద్దెకుంటున్న వారితో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. జాగిలాలతో ఆధారాల కోసం గాలింపు చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనుదీప్ తెలిపారు.

మనస్తాపంతో మహిళ ఆత్యహత్య



లక్ష్మీదుర్గ మృతదేహం

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లికి చెందిన లక్ష్మీదుర్గ(25) అనే మహిళ కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురై ఆదివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్యహత్యకు పాల్పడింది. ఎస్సై ప్రదీప్‌కుమార్ వివరాల ప్రకారం గుంటూరు జిల్లా రేపల్లె మండలం లంకినేనిదిబ్బకు చెందిన రవి అనే వ్యక్తి బిజినేపల్లిలో ట్రాక్టర్ల ట్రాలీ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాడు. గత ఐదేళ్లుగా రవి కుటుంబం బిజినేపల్లిలో నివాసముంటోంది. ఆదివారం తెల్లవారుజామున భార్యాభర్తలు గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన లక్ష్మీదుర్గ ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి భర్త రవి, ఇద్దరు కూతుళ్లున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గేదె కడుపు నుంచి ప్లాస్టిక్, క్లాత్ తొలగింపు



ప్లాస్టిక్‌ను తొలగిస్తున్న పశువైద్యులు

పదర: నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం పెట్రాల్‌చేన్ గ్రామంలో బర్రె నుంచి ప్లాస్టిక్, క్లాత్‌ను మండల పశువైద్యాధికారి మారుతి ఆధ్వర్యంలో ఆదివారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రాల్ చేన్ గ్రామానికి చెందిన మండ్లి లింగయ్య తన గేదె 30 రోజుల నుంచి మేత మేయడం లేదని తెలుపగా ప్రాథమికి చేసినా తగ్గలేదన్నారు. దీంతో రైతునుంచి పూర్తి వివరాలు తెలుసుకొని గేదె నుంచి దాదాపు 20 కిలోలకు పైగా ప్లాస్టిక్, క్లాత్‌ను సర్జరీచేసి బయటకు తీశామన్నారు. గేదె సురక్షితంగా ఉండడంతో యజమాని, సర్పంచ్, రైతులు పశువైద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సర్జరీలో డాక్టర్‌తోపాటు అటెండర్ బాలీశ్వరయ్య, గోపాలమిత్ర దశరథ్‌లు ఉన్నారు.

'2019లో బీజేపీదే అధికారం'

వనపర్తి అర్బన్: బీజేపీ 2019లో తెలంగాణంలో అధికారంలోకి వస్తుందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మోహన్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి భరత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేవైఎం కార్యకర్తలంతా గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల రవీందర్‌నాథ్‌రెడ్డి, మున్సిపలవైస్ ఛైర్మన్ బి.కృష్ణ, దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు రజనిరెగ్గి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయరణ, నాగభూషణంగౌడ్, నాయకులు మేర్వంరాజు, బుడ్డన్న, వెంకటేష్ సాగర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ సేవలు చిరస్మరణీయం

● ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

కల్వకుర్తి అర్బన్: మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. దేశంలో పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ హయాంలోనే అందాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవణ్‌కుమార్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగదీష్, విష్ణువర్ధన్‌రెడ్డి, షాకేర్, రాహుల్, బాల్‌రెడ్డి, పురుషోత్తంగాంధీ, రామకృష్ణ, జంగయ్య, మహమూద్, శ్రీపతిరాజు, ఖదీర్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

యువతకు ఆదర్శప్రాయుడు

వెల్దండ: యువతకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు రాజీవ్‌గాంధీ విశేషంగా కృషి చేశారని ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. ఇందిరాగాంధీ చౌక్‌వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజీవ్‌బాటలో యువత నడవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ ముత్యాలు, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సుజాత, డీసీసీ నాయకులు మోతీలాల్, కృష్ణముదిరాజ్, నాయకులు శేఖర్, గుద్దటి నారాయణ, శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.

● కొల్లాపూర్ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలో రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గాలియాదవ్, జంబులయ్య, సురేందర్‌సింగ్, కళాహస్తి రంగ దాస్, వెంకటరెడ్డి, రామకృష్ణ, రాజు పాల్గొన్నారు.



వెల్దండలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, నాయకులు

పేదలకు పండ్లు బ్రెడ్డు పంపిణీ

డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగినేని జగదీశ్వర్ ఆధ్వర్యంలో శ్రీవాణి విద్యానిలయంలో రాజీవ్ గాంధీ జయంతి నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడారు. వృద్ధులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రంగదాస్, జంబులయ్య పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ఊర్కొండ: అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాచాలపల్లి గ్రామానికి చెందిన మందయ్యను మంత్రి లక్ష్మారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్నారు. ఆదివారం రూ.30వేల చెక్కును బాధితుడికి అందజేశారు.

ఎల్లూరులో మద్యపాన నిషేధ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గాలి యాదవ్

ఎల్లూరు (కొల్లాపూర్ రూరల్): మండలంలోని ఎల్లూరు గ్రామంలో మద్యపానాన్ని నిషేధిద్దామంటూ ఆదివారం యువకులు ర్యాలీ నిర్వహించారు. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గాలియాదవ్ మాట్లాడుతూ మద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో గ్రామస్థుల్లో చైతన్యం కలిగించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ యువకులకు వెన్నంటి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మద్యపాన నిషేధ కమిటీ యువకులు పాల్గొన్నారు.

టీ మాస్ సదస్సుకు తరలివెళ్లిన నేతలు

కుడికిళ్ల(కొల్లాపూర్ రూరల్)/కల్వకుర్తిఅర్బన్: జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన టీమాస్ ఆవిర్భావ సదస్సుకు కొల్లాపూర్, ముక్కిడిగుండం, నార్లాపూర్, కుడికిళ్ల గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలు, పాలమూరు రంగారెడ్డి, మిషన్ భగీరథ నిర్వాసితులు వాహనాల్లో తరలివెళ్లారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్ మాట్లాడుతూ టీమాస్ ఆవిర్భావంతో టీఆర్‌ఎస్‌కు భయం పట్టుకుందని, అందుకే అవాకులు చెవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు బలహీనవర్గాల కోసం పనిచేయాలని, లేనిఎడల ప్రభుత్వానికి చరమగీతం పాడతామన్నారు. సదస్సుకు తరలివెళ్లిన వారిలో గిరిజన సంఘం మండల కార్యదర్శి ఆశోక్, రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు, ఎస్‌ఎఫ్‌ఐ మండలాధ్యక్షుడు డి.శేఖర్ ఉన్నారు. అలాగే కల్వకుర్తి నుంచిప్రజాసంఘాల నాయకులు ఆంజనేయులు, పులిజ్వాల పరుశరాములు, ఎపీ మల్లయ్య, ఎల్లయ్య, జంగయ్య, సదానందంగౌడ్, రామస్వామి, చిన్నయ్య, వెంకటేశ్వర్లు, జయచందర్ తరలివెళ్లారు.

కేసీఆర్‌కు అవార్డు రావడంపై హర్షం

కొల్లాపూర్ రూరల్: ముఖ్యమంత్రి కేసీర్‌కు అగ్రికల్చర్ అవార్డు రావడంపై ఎంపీపీ నిరంజన్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కొల్లాపూర్‌లోని ఎంజీఎల్ఐ అతిథి గృహం ఆవరణలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు సాగు,తాగునీరు, రుణమాఫీ, ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. రైతు బాంధవుడిగా చరిత్రకెక్కిన ఆయనకు అవార్డు రావడం గర్వకారణం అన్నారు. సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి జేవిరామారావు, రామాపురం సర్పంచ్ బాలరాజు, టీఆర్ఎస్ నాయకులు బోరెల్లి మహేష్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కొల్లాపూర్ రూరల్: హరితహారంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి జేవిరామరావు కోరారు. ఆదివారం పెంట్లవెల్లి రహదారిలో రామరావుతో పాటు సీఐ శ్రీనివాస్‌రావు, ఎంపీపీ నిరంజన్ రావులు విద్యార్థులతో కలిసి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బోరెల్లి మహేష్, మద్దెల రాందాస్, రామాపూరం సర్పంచ్ బాలరాజు, చెన్నయ్య పాల్గొన్నారు.

మామిడి మొక్కల పంపిణీ

చారకొండ: మండలంలోని సారబండతండాలో ఆదివారం సర్పంచ్ సువర్ణతిరుమలేష్ తండావసులకు మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ ఇంటి ఆవరణలో ఐదు మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. చెట్లు అవసరమైన ప్రాణ వాయువును, అలాగే వర్షాలను ఇస్తాయని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకోవాలి

పెంట్లవెల్లి: శ్రీశైలం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు అరుణాచల్ రాష్ట్రం తరహాలో తెలంగాణ ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించాలని తెలంగాణ నవనిర్మాణ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మురళిధర్ గుప్త డిమాండ్ చేశాడు. ఆదివారం మండలంలోని మల్లేశ్వరంలో నిర్వహించిన నిర్వాసితుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టులో 62 గ్రామాలు 11వేల కుటుంబాలు ఇళ్లు, భూములు, కోల్పోయి రోడ్డున పడ్డారని, వారికి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాసిత సంఘం జిల్లా నాయకులు ఖాజ మైనోద్దిన్ , మంచాలకట్ట, గుమ్మడం గ్రామస్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వంగూరు: పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని కోనేటిపూర్ సర్పంచ్ వేముల వెంకటేశ్వర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే గువ్వలబాల్‌రాజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

కంటోనిపల్లిని పంచాయతీ చేయండి

● ఎమ్మెల్సీ కసిరెడ్డికి గ్రామస్థుల వినతి

వెల్దండ: వెల్దండ గ్రామ పంచాయతీ పరిధిలోని కంటోనిపల్లి గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్థులు ఆదివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. పంచాయతీగా చేసేందుకు తమ గ్రామంలో 600 జనాభా ఉందని, మండల కేంద్రం నుంచి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. అలాగే హైద్రాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి నుంచి బీటీ రోడ్డు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు శివకుమార్, శివప్రసాద్, శేఖర్, కిరణ్, విజయ్, రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నిధులతో గ్రామాల అభివృద్ధి

● జూపల్లి సర్పంచ్ చందూలాల్

చారకొండ: ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులతో మండలంలోని గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని సర్పంచ్ చందూలాల్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.34 లక్షలు వెచ్చించి జూపల్లిలో సీసీరోడ్ల నిర్మాణం, జూపల్లి-లింగారెడ్డిపల్లికి వెళ్లే మట్టి రోడుక్డు మరమ్మత్తులు చేశామన్నారు. ఎమ్మెల్సీ ప్రత్యేక దృష్టి సారించి తాగునీటి సమస్యను పరిష్కరించారన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, బాలస్వామి, సైదులు, ఆచారి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విమోచన దినాన్ని నిర్వహించాలి

● బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంపతి అభిలాష్‌రెడ్డి

కల్వకుర్తిఅర్బన్: తెలంగాణ విమోచన దినం సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంపతి అభిలాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేజీ టూ పీజీ, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, నిరుద్యోగులకు లక్షా ఉద్యోగాలు ఎక్కడ అమలు చేశారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. సమావేశంలో బీజేవైఎం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రాఘవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కార్తిక్, రాజశేఖర్, నగర ఉపాధ్యక్షుడు శశికుమార్‌గౌడ్, వంశీ, అశోక్ పాల్గొన్నారు.

23న మంద కృష్ణ మాదిగ రాక

కొల్లాపూర్ రూరల్: ఈనెల 23న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జిల్లా కేంద్రానికి రానున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు నాగులపల్లి లక్ష్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణపై భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తారని, కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

సీపీఎస్ పోరులో భాగస్వాములు కండి

● టీఎస్ సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బృంగి కృష్ణ ప్రసాద్

కల్వకుర్తిఅర్బన్: సీపీఎస్ రద్దు కోసం చేస్తున్న ఉద్యమంలో ఉద్యోగులంతా భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బృంగి కృష్ణ ప్రసాద్ కోరారు. పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో ఆదివారం కల్వకుర్తి డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వివిధ సంఘాలతో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజనై కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు సామూహిక సెలవులు పెట్టి జిల్లా కేంద్రంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన దీక్షలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం వెంటనే గ్రాట్యుటీ జీవోను విడుదల చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న కృష్ణ ప్రసాద్

అనంతరం సామూహిక సెలవు వాల్‌పోస్టర్‌ను నాయకులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీ.నర్సింహ్మారావు, కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు గోపాల్, అసోసియేట్ అధ్యక్షుడు సైదులు, డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు కాటమయ్య, రమేష్, పీఆర్‌టీయూ నాయకులు విద్యాసాగర్, కృష్ణారెడ్డి, రవీందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ గ్రామ కమిటీ ఎన్నిక

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్ పార్టీ సుద్దకల్ గ్రామ ఎస్సీ కమిటీని ఆదివారం మండల అధ్యక్షుడు పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి జగన్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా కడారి నర్సింహ, ఉపాధ్యక్షుడిగా శ్రీను, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా సామఆంజనేయులు, కడారి కుర్మయ్యలను, వీరితోపాటు 25 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్యగౌడ్, బాలయ్య, ఊషన్న, కృష్ణయ్య, చంద్రయ్య, పరశురాములు, నాగయ్య పాల్గొన్నారు.

వానల కోసం వనాల బాట

చారకొండ: వరుణుడు కరుణించి వానలు కురవాలని కోరుకుంటూ మండలంలోని చారకొండ, శాంతిగూడెం, చంద్రాయణపల్లి గ్రామస్థులు వనాల బాటపట్టారు. ఆదివారం కుటుంబ సమేతంగా ఊరి పొలిమేర్లలోని తమ వ్యవసాయ పొలాల్లోని చెట్ల కిందకు వెళ్లి వనమహోత్సవాన్ని నిర్వహించారు. వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. సహ పంక్తి భోజనాలు చేశారు. అనంతరం ఆట, పాటలతో గడిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.



వనాల్లోకి వెళ్తున్న గ్రామస్థులు

ఆంధ్రజ్యోతి

అచ్చంపేట

6

నాగర్‌కర్నూల్ | సోమవారం 21 ఆగస్టు 2017

అచ్చంపేట । బల్మూర్ । లింగాల । ఉప్పునుంతల । అమ్రాబాద్ । పదర

ఘనంగా వనమహోత్సవం

అమ్రాబాద్: మండల పరిధిలోని మన్ననూర్, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం వనమహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులంతా వనాల్లోకి వెళ్లి వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి సహపంక్తి భోజనాలు చేశారు.

జప్తిసదగోడులో... ఉప్పునుంతల మండలం జప్తిసద గోడు గ్రామంలో వనమహోత్సవం జరుపుకున్నారు.



చెట్ల కింద వంటలు చేస్తున్న మహిళలు

బలవంత వసూళ్లకు పాల్పడితే చర్యలు

● ఎస్సై జాహంగీర్ యాదవ్

అమ్రాబాద్: వినాయక చవితిని పురస్కరించుకొని బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై జాహంగీర్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో కొంత మంది యువకులు వినాయక చందాల పేరుతో బలవంత వసూళ్ళకు పాల్పడుతున్నారనే సమాచారం ఉందని అలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. స్వచ్ఛందంగా చందాలిస్తే తీసుకొని ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్సై విష్ణు

లింగాల: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై విష్ణు అన్నారు. ఆదివారం ఉత్సవాల నిర్వాహణపై పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పకుండా అనుమతులు తీసుకోవాలన్నారు. బలవంతపు వసూళ్ళకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా డీజేలు ఉపయోగించడానికి అనుమతులు లేవని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వాహణ కమిటీలు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ స్వామి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

పదర: మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామానికి చెందిన నేనావత్ పెద్ద రాములు ఆనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో నాలుగు రోజుల క్రితం మృతి చెందిన సాలె సత్యనారాయణ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామార్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

మత్స్య పారిశ్రామిక సంఘం డైరెక్టర్ ఎన్నికపై హర్షం

ఉప్పునుంతల: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్‌గా అచ్చంపేట పట్టణానికి చెందిన ముక్తాల రేణయ్య ఎన్నిక కావడంపై ఉప్పునుంతల మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మేడమోని కాశన్న, మల్లయ్య, బక్కయ్య ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

భక్తి శ్రద్ధలతో పెద్దమ్మ, అంకాలమ్మ బోనాలు

● అలరించిన పోతురాజుల విన్యాసాలు, యువతీ యువకుల నృత్యాలు

● వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు



బోనం కుండతో చిన్నారి



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట: పట్టణంలో ఆదివారం పెద్దమ్మ, అంకాలమ్మ భోనాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ, ముదిరాజ్ కులస్థుల మహిళలు బోనం కుండలను అలంకరించుకోని డప్పు వాయిద్యాల మధ్య ఉట్ల కోనేరు మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ యువకుల నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు అకట్టుకున్నాయి. ర్యాలీగా ఆయా దేవాలయాలకు చేరుకొని అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. వేడుకల్లో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోతురాజుల విన్యాసాలు



ఉప్పునుంతల: మండల కేంద్రంలో యాదవులు పెద్దమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహిళలు బోనం కుండలను అలంకరించుకొని డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారి దేవాలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.





ఉప్పునుంతల, అచ్చంపేటలో బోనం కుండలతో మహిళల ఊరేగింపు

సినిమా గైడ్

శ్రీసత్యలక్ష్మి: లై

శ్రీసాయిరాం: జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీప్రసన్న గ్యాస్ ఏజెన్సీ భారత్ గ్యాస్ అచ్చంపేట.
ఫోన్ : 9441783722
20వ తేదిన బుక్ చేసుకున్న వారికి 21న సిలిండర్లు పంపిణీ చేస్తారు.

ఇంటర్వ్యూ

సింగిల్ విండో అభివృద్ధికి సహకరించండి

● చైర్మన్ నరేందర్‌రెడ్డి



ఉప్పునుంతల: సింగిల్‌విండో ద్వారా రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని ఉప్పునుంతల సింగిల్‌విండో చైర్మన్ మడ్డు నరేందర్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కోరారు.

సింగిల్‌విండో ద్వారా ఎంత మందికి రుణాలు అందజేశారు ?

4 వేల మంది రైతులకు రుణాలు అందజేశాం. స్వల్పకాలిక రుణాల కింద రూ. 11 కోట్లు, దీర్ఘ కాలిక రుణాల కింద రూ. 10 కోట్ల రుణాలు ఇచ్చాం.

రైతులకు ఎలాంటి రుణాలు అందజేస్తున్నారు ?

పంట రుణాలతో పాటు ట్రాక్టర్లు, పౌల్ట్రీ, డెయిరీ, గొర్రెల పెంపకం కోసం రుణాలు అందిస్తున్నాం.

బంగారంపై రుణాలు ఇస్తున్నారా ?

బంగారంపై రూ. 2 కోట్ల 50 లక్షల రుణాలు ఇచ్చాం.

వ్యాపారులకు కూడా రుణాలు ఇస్తున్నారా.. ?

వ్యాపారస్థులకు రూ. 23 లక్షలు ఇచ్చాం. ఉద్యోగస్థులకు వాహనాల కోసం రూ. 5 లక్షల రుణాలు అందించాం.

రుణాల రికవరీ ఎలా ఉంది ?

80 శాతం రుణాలు రికవరీ అయ్యాయి.

మీ సొసైటీలో డిపాజిట్లు చేయించారా ?

కోటి రూపాయల వరకు డిపాజిట్లు చేయించాం.

పీఏసీఎస్ ద్వారా విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారా ?

రాయితీపై రైతులకు వరి, మొక్కజొన్న, కంది, జొన్న, పెసర, మినుములు వంటి విత్తనాలతో పాటు రైతులకు కావాల్సిన ఎరువులు అందజేస్తున్నాం. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు వరి, మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నాం.

రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

జయంతి వేడుకల్లో వక్తలు

అచ్చంపేట అర్బన్: మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు చత్రునాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాయన్నారు. రాజీవ్‌గాంధీ దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, సీనియర్ నాయకులు అశోక్‌కుమార్, రాజ్ గోపాల్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు భానుప్రసాద్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుశీలమ్మ, మాజీ ఎంపీటీసీ రాములు, నల్లపు శ్రీను, పవన్, సునిల్, నరేందర్, లింగం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగ, తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సముదాయం ఎదుట రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ ఎల్లూబాయి, నాయకులు శ్రీశైలం, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ పాల్గొన్నారు.



రాజీవ్ విగ్రహానికి నివాళర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గురువులకు ఘన సన్మానం

అచ్చంపేట: పట్టణంలోని రెడ్డి భవన్‌లో ఆదివారం హెచ్‌ఎస్‌సీ 1964-1965 బ్యాచ్ విద్యార్థులు తమ గురువులు జీ. పర్వత్‌రెడ్డి, ఎస్‌ఏ. కరీంలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ సుదర్శన్, డాక్టర్ బాల్‌నారాయణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరేసుకున్నారు. ఈ వయస్సులో కూడా దాదాపు 20 మంది పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించడం ఆదర్శనీయమని పలువురు వారిని అభినందించారు.

సమస్యల పరిష్కారం కోసం సంఘటితం కావాలి

● తాలుకా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చందునాయక్

అచ్చంపేట: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్లను పక్కకు పెట్టి సంఘటితం కావాలని తాలుకా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందునాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నియోజకవర్గ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మండలాల కన్వీనర్లు, ఈసీ మెంబర్లు, సీనియర్ పాత్రికేయులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చందూనాయక్ మాట్లాడుతూ రెండు నెలలకోసారి ప్రతి మండలంలో కార్యవర్గ సమావేశం, ఆరు నెలలకోసారి జనరల్ బాడి మీటింగ్ నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. ఈ నెల 27న వ్యక్తిత్వ వికాసంపై అవగాహన తరగతులు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు వీరబ్రహ్మం, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కోశాధికారి రాజు, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలోమాట్లాడుతున్న చందునాయక్

మైనార్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

నాగర్‌కర్నూల్ అర్బన్: పదోతరగతి చదివి మధ్యలోనే చదువు అపేసిన మైనార్టీ విద్యార్థులకు ఉపకారవేతనంతో కూడిన ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సెడ్ సంస్థ అధ్యక్షురాలు క్రాంతి వెలగపూడి ఆదివారం ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం ఓపెన్ స్కూల్‌లో పరీక్షలు రాయిస్తారని ఆమె పేర్కొన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సినిమా గైడ్



శ్రీరమణ:	లై
రామకృష్ణ :	నేనే రాజు నేనే మంత్రి
రవి :	జయ జానకి నాయక

గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నంబర్లు

హెచ్‌పీ గ్యాస్	08540-226218
భారత్ గ్యాస్	08540-224446

కూరగాయల ధరలు

టమాట	రూ.40	చిక్కుడు	రూ.32
వంకాయ	రూ.34	క్యాప్సికమ్	రూ.80
బెండకాయ	రూ.20	క్యాలీఫ్లవర్	రూ.30(1)
పచ్చి మిర్చి	రూ.35	చేమగడ్డ	రూ.60
గోకరకాయ	రూ.20	ఉల్లిగడ్డ	రూ.40
బీరకాయ	రూ.24	ఆలుగడ్డ	రూ.16
దోసకాయ	రూ.15	బీట్‌రూట్	రూ.40
దొండకాయ	రూ.16	మునగ	రూ.10(2)
కాకరకాయ	రూ.24	కిరదోస	రూ.80
క్యారేట్	రూ.60	ఆకుకూరలు	రూ.10 (5)
క్యాబేజీ	రూ.40		

బంగారు, వెండి ధరలు

బంగారం (10గ్రా):	రూ. 30,000
వెండి (కిలో):	రూ. 41,200

విస్తరిస్తున్న విష జ్వరాలు

● పుల్జాలలో ప్రత్యేక వైద్య శిబిరం

నాగర్‌కర్నూల్ రూరల్ : మండల పరిధిలోని పుల్జాల గ్రామంలో విష జ్వరాలు ప్రభలుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పలువురు జ్వరాల బారిన పడినట్లు సమాచారం అందుకున్న వైద్య ఆరోగ్య శాఖాధికారులు ఆదివారం గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామంలో పర్యటించి జ్వరంతో బాధపడుతున్న వారిని పరీక్షించి రక్త నమూనాలను సేకరించారు. గ్రామంలో పది మందికి పైగా టైఫాయిడ్‌తో, మరికొందరు ఒంటి నొప్పులతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారి నుంచి వివరాలు సేకరించి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమ లార్వా వృద్ధి చెందకుండా అబేట్ ద్రావకాన్ని నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో పిచికారి చేశారు. గ్రామంలోని మురుగుకాల్వలు, ప్రధాన రహదారుల వెంట నిలచి ఉన్న నీటని ఎప్పటికప్పుడు పారే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. వైద్య శిబిరంలో 58మందిని పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు. పరీక్షలు అవసరమైన వారికి నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రిలో పరీక్షలు చేయించనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఇవి మామూలు జ్వరాలే నని ఆందోళన చెందాల్సిన పనిలేదని గ్రామస్థులకు తగు సలహాలు, సూచనలిచినట్లు అధికారులు తెలిపారు. సర్పంచ్ చంద్రయ్య, ఎంపీటీసీ నిరంజన్ వైద్య శిబిరంలో రోగులను పరామర్శించారు. వైద్య శిబిరంలో డీఎంఓ పాల శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు ఎన్డీవీ చారి, అశోక్, రజిత, ఎఎన్ఎంలు అలివేలు, కవిత, వనజ, హెల్త్ అసిస్టెంట్‌లు రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు రోగులకు వైద్యసేవలందించారు.



మురుగు నీటిలో అబేట్ ద్రావణాన్ని చల్లుతున్న సిబ్బంది



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

పాఠశాల అభివృద్ధికి కృషి

తిమ్మాజిపేట: తాము చదువుకున్న పాఠశాల అబివృద్ధికి తమ వంతు సహాకారం అందజేస్తామని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 బ్యాచ్ విద్యార్థులు పేర్కొన్నారు. ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వవిద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమలో చాలా మంది వివిధ రంగాల్లో స్థిరపడ్డామన్నారు. అందరం చేయి చేయి కలిపి పాఠశాల అబివృద్ధికి తమ వంతు సహాకారం అంద.జేయాలని సమావేశంలో తీర్మానించారు. పాఠశాల ఆద్యాపకులతో చర్చించి ఏం చేయాలో నిర్ణయం తీసుకుందామన్నారు. ఈసమావేశంలో ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్యామ్‌సుందర్, ఓల్డ్ స్టూడెంట్స్ సరిత, రజిత, వరలక్ష్మీ, విజయ, సందీప్, సలీం, శ్యామ్, రమేష్, శివుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటా అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులు



వసంతలీల



వరలక్ష్మీ

కందనూలు : ఆటా జాతీయ అవార్డుకు జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయురాళ్లు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.వరలక్ష్మి గత సంవత్సరం పదోతరగతి ఫలితాలలో తెలుగు సబ్జెక్టులలో 10/10 పాయింట్లు సాధించడం వల్ల ఆమె ఈ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ పేర్కొన్నారు. జిల్లాలోని కొల్లాపూర్ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్.వసంతలీల గత సంవత్సరం పదో తరగతిలో తెలుగులో ఐదుగురు విద్యార్థులు 10/10 పాయింట్లు సాధించడంతో ఆమె ఆటా జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు మునవర్ సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 8న ఖమ్మం జిల్లా భద్రాచలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డులను వారి అందజేస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శిగా రమేష్

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగానికి కార్యదర్శిగా రమేష్‌ను నియమించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న రమేష్‌ను జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శిగా జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

రాజీవ్ సేవలు చిరస్మరణీయం

● జయంతి వేడుకల్లో జడ్పీటీసీ సభ్యురాలు మణెమ్మ

కందనూలు : మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయమని జడ్పీటీసీ కొండా మణెమ్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి నివాసంలో ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా మణెమ్మ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆనాటి సంక్షేమపథకాలే దేశాభ్యున్నతికి దోహదపడుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు విసుగుచెందుతున్నారన్నారు. రాష్ట్రంలో దేశంలో రాబోయే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండి శాంతమ్మ, తాడూరు సింగిల్ విండో చైర్మన్ ఎండీ సమద్, పాలమూరి ప్రసాద్, కృష్ణారెడ్డి, నగేష్, పిడికిళ్ల శ్రీను, బండి నర్సింహ్మా, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నగర పంచాయతి వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని గేదె మృతి

తెలకపల్లి : మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై ఆటో ఢీకొని గేదె మృతి చెందింది. తెలకపల్లికి చెందిన ఎత్తపు శ్రీనుకు చెందిన గేదె పొలం నుంచి ఇంటికి వస్తుండగా మామిళ్లపల్లికి చెందిన ఆటో ఢీకొనడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. బాధితుడు శ్రీను తెలిపారు.. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

'సీసీ రోడ్లు వేయాలి'

తెలకపల్లి : మండల కేంద్రంలోని శ్రీనివాస కాలనీ పోలీస్‌స్టేషన్ రహదారిలో సీసీ రోడ్డు వేయాలని ఆయా కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలు వస్తే రోడ్లన్నీ బురదమయంగా మారి నడవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనేకసార్లు సీసీ రోడ్ల గురించి వినతిపత్రాలు అందజేసినా ఇంతవరకు అధికారులుకానీ ప్రజా ప్రతినిధులు కానీ స్పందించడం లేదని వారంటున్నారు. ఈ రహదారుల వెంబడి రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఆయా కాలనీవాసులు నిరంతరం తిరుగుతుంటారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీరోడ్డు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సర్పంచ్ నిర్మలాలక్ష్మారెడ్డిని వివరణ కోరగా గ్రామంలో సీసీరోడ్లు లేని రహదారులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపించామని అనుమతులు వచ్చిన వెంటనే రోడ్లు వేస్తామన్నారు.

డీఆర్‌డీఏ సిబ్బంది జేఏసీ ఏర్పాటు



మాట్లాడుతున్న జిల్లా కో చైర్మన్ ధనుంజయరాజు

వనపర్తి వ్యవసాయం: జిల్లా డీఆర్‌డీఏ సిబ్బంది జేఏసీని ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. వనపర్తి మండలం పరిషత్ సమావేశ హాల్‌లో జిల్లాలోని ఉపాధిహామి సిబ్బంది, వాటర్‌షెడ్ సిబ్బంది, డీఆర్‌డీఏ కార్యాలయం(ఈటీసీ) సిబ్బంది సమావేశమయ్యారు. పలుసమస్యలపై చర్చించారు. అనంతరం జేఏసీని ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా బాలయ్య, కో చైర్మన్లుగా ధనుంజయరాజు, నరేందర్, అరుణ, రామస్వామి, సుష్మిత, రషీద్, లక్ష్మయ్య, లలిత, నిరంజన్‌గౌడ్, రమేష్, వెంకట్రాములు, రమేష్‌లను ఎన్నుకున్నారు.

వయోజనులకు సార్వత్రిక పరీక్షలు

ఖిల్లాఘనపురం: మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సాక్షర భారత్ లో విద్యనభ్యసిస్తున్న వయోజనులకు ఆదివారం పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీవో రెడ్డయ్య, మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ నెహ్రూనాయక్ తెలిపారు. సాక్షరభారత్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 935 మంది విద్యనభ్యసిస్తుండగా అందులో 846 మంది వయోజనులు పరీక్షలు రాస్తున్నట్లు వారు తెలిపారు. మండల వ్యాప్తంగా సంపూర్ణ అక్షరాస్యత ధ్యే యంగా పని చేస్తున్నట్లు వారు తెలిపారు. సాక్షర భారత్ కేం ద్రాల ద్వారా వయోజనులకు ప్రతి రోజు వీసీవోలు రాత్రివేళ్లల్లో విద్యను బోధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలో కోఆర్డినేటర్లు, వయోజనులు తదితరులు పాల్గొన్నారు



అల్లమాయపల్లిలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

27న కేవీపీఎస్ జాతీయ సమావేశాలు

వనపర్తిటౌన్: కేవీపీఎస్ జాతీయ సమావేశాలు ఈ నెల 27న హైదరాబాద్‌లోని సుంధరయ్య భవన్‌లో నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం గాంధీనగర్‌లో సమావేశాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ సమావేశాల సందర్భంగా సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు నీళ్ల , నిధుల కోసం రౌండ్‌టేబుల్ సమావేశం

వనపర్తిటౌన్: నీళ్లకోసం, నిధుల కోసం అనే అంశంపై పట్టణంలోని యాదవ సంఘం భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావే శం సోమవారం నిర్వహిస్తున్నట్లు పాలమూరు అధ్యన వేదిక సభ్యులు నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా అంతటా తొమ్మిది రోజుల ప్రచారోద్యమం నిర్వహిస్తున్నామన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు బాగాలుగా విభజించాలని, తదతర అంశాలపై చర్చించున్నట్లు పేర్కొన్నారు.

పాములతో.. పారాహుషార్

● ఉసురు తీస్తున్న విష సర్పాలు

● వనపర్తి జిల్లాలో 20 రోజుల్లో ఐదుగురి మృతి
● ఇళ్లల్లోకి పాములు చొరబడకుండా జాగ్రత్తలు
● పంట పొలాలకు వెళ్లే రైతులు అప్రమత్తం
● పాముకాటు వేసిన వెంటనే ప్రథమ చికిత్స ముఖ్యం
● నాటు వైద్యులను ఆశ్రయించవద్దు..





మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) ఆదివారం పాముకాటుతో మృతి చెందడంతో.. రోదిస్తున్న కుటుంబ సభ్యులు

జాగ్రత్తలు పాటిస్తే ప్రాణహాని ఉండదు....



- డాక్టర్ సదాశివయ్య, వృక్ష శాస్త్ర అధ్యాపకుడు

కాటేసిన పామును గుర్తిస్తే సగం ప్రమాదం తప్పినట్లే. విషసర్పం కాటేస్తే నాటు వైద్యులు మంత్రగాళ్ల వద్దకు వెళ్లకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్తే ప్రాణహాని ఉండదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విష సర్పాల ముప్పు ఎక్కువగా ఉంటుంది. అందుకోసం వారు ఇంటి పరిసరాలలో ఎలాంటి చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పడుకొనే ముందు ఇంట్లోకి విషసర్పాలు ప్రవేశించకుండా ఎక్కడైనా రంధ్రాలు ఉంటే గుడ్డలతో మూసి వేయాలి. ఒకవేళ పాముకాటుకు గురైతే ఆ పైభాగంలో గుడ్డతో కట్టి ఆందోళన చెందకుండా వైద్యున్ని సంప్రదించాలి.

వానకాలం వచ్చిందంటే చాలు ఎక్కడ ఉన్న పాములన్ని బయటికి వచ్చి సంచరిస్తుంటాయి. వీటిలో విష సర్పాలు కొన్నే ఉన్నా అవి కాటు వేస్తే ఏ మాత్రం అలసత్వం వహించినా ప్రాణాలు గాలిలో కలుస్తాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు వ్యవసాయ పనులు చేసే రైతులు ఎక్కువగా పాము కాటుకు గురవుతున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 21 జాతుల పాములు ఉండగా.. గతంలో పరిశోధకులు గుర్తించారు. అయితే వీటిలో మన ప్రాంతంలో సంచరించే విషసర్పాలలో ఎక్కువగా నాగు పాము, కట్లపాములు కాగా అక్కడక్కడా రక్తపింజరి కనిపిస్తుంటాయి. ఈ మూడు సర్పాల వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది. ఇవి కాక విషరహిత సర్పాలైన జర్రిపోతులు ఎక్కువగా కనిపించినా వాటి వల్ల ప్రాణహాని తలెత్తదు.

● వనపర్తి

20 రోజుల్లో అయిదుగురి బలి...

వనపర్తి జిల్లాలో గడిచిన 20 రోజులలో అయిదు మంది పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 1వ తేదిన మదనాపురం మండల కేంద్రానికి చెందిన మద్దిలేటి (32) ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. అలాగే కొత్తకోట మండలం రామనంతపురం గ్రామానికి చెందిన ఫాతిమా(35) ఆమె కుమారుడు చోటు(7) ఈనెల 8వ తేదిన పాముకాటుకు గురయ్యారు. చోటు అదే రోజు మృతి చెందగా ఫాతిమా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తర్వాత మరణించింది. ఒక మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ(10), మహేష్(8) ఇద్దరు సోదరులు ఆదివారం తెల్లవారుజామున పాముకాటుకు గురై మృత్యువాత పడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు బాలురు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఇలా 20 రోజుల్లో అయిదు మంది పాముకాటుతో మృతి చెందడం జిల్లావాసులందరికి బాధ పెడుతోంది. పాముకాటుకు గురి కాకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా పాములు, పొలం గట్టు, కాల్వల పక్కన, పశువుల పాకలు, పొదలు, గడ్డివాములు, పాడుపడ్డ ఇళ్లు, ఇంటి ఆవరణలో నిల్వ ఉంచుకున్న వంట చెరుకు కట్టెలు, పెంటదిబ్బల్లో సంచరిస్తుంటాయి. ఇక పూరిగుడిసెల్లో సైతం పైకి ఎగబాకుతుంటాయి. రాత్రి సమయాల్లో ఎలుకలు, బల్లులు, తొండలు వంటి వాటిని ఆహారంగా తీసుకోవడానికి సంచరిస్తుంటాయి.



ఈ కింది జాగ్రత్తలు పాటించాలి...

● పాముకాటుకు గురి కాకుండా ఉండాలంటే రాత్రి సమయాల్లో నడిచేటప్పుడు తప్పని సరిగా చెప్పులు వేసుకోవాలి. టార్చిలైటు ఉపయోగించాలి.
● పొలాల్లో నడిచేటప్పుడు శరీరం మొత్తం కప్పి ఉంచే దుస్తులను ధరించాలి. చేతికర్రను ఉపయోగించాలి.
● పడుకొనే ముందు పరుపులు, దుప్పట్లు, చాపలు బాగా విదిలించి వేసుకోవాలి. ఆరుబయట నిద్రించరాదు.
● పాములు ఇళ్లలోకి రాకుండా ఉండాలంటే చెత్తాచెదారం. పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి. ఇంటి ఆవరణలో పెరటి చెట్లు ఉంటే వాటి కింద ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.
● పడుకొనేటప్పుడు కిటికీలు, తలుపులు సందు లేకుండా పూర్తిగా మూసి వేయాలి.
● స్నానపు గదులు లేదా పడక గది నుంచి వెలుపలికి నీరు పోవడానికి రంధ్రాలు ఉంటే గుడ్డలతో మూసెయ్యాలి. పునాదులకు, గోడలకు రంధ్రాలు లేకుండా చూసుకోవాలి. కోళ్లను పెంచుకుంటే పాములు రాకుండా నివారించవచ్చు.

కాటేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

పాముకాటుకు గురైనప్పుడు కాట్లను బట్టి ఏ పాము కరిచిందో గుర్తు పట్టొచ్చు. విషరహిత పాములు కరిస్తే రెండు లేదా నాలుగు వరసల్లో కాట్లు పడతాయి. విషమున్న పాముకరిస్తే ఈ వరుసలతో పాటు పైన రెండు పెద్ద కాట్లు కనిపిస్తాయి. అర్ధ విష సర్పాల కాట్లు విషరహిత పాములను పోలి ఉంటాయి.
● కాటు వేసిన చోట బ్లేడుతో కోయడం, సూదులతో గుచ్చడం, రక్తాన్ని పీల్చడం వంటివి చేయరాదు.
● కాటు పైభాగాన తాడుతో మరి బిగితుగా కాకుండా ఓ మాదిరిగ కట్టుకట్టాలి.
● పాముకాటుకు గురైన వ్యక్తులు నడవడం, పరిగెత్తడం, పెద్దగా అరవడం, ఏడవడం మత్తు పానీయాలు సేవించడం చేయరాదు.
● ఎట్టిపరిస్థితుల్లోనూ మంత్రగాళ్ల దగ్గరకు వెళ్లరాదు. నాటు మందులు ఉపయోగించరాదు.
● వీలైనంత త్వరగా వాహనంలో సమీపంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలి.



బోసిపోయిన జూరాల ప్రధాన గేటు

ఇక్కడ వెలవెల అక్కడ కళకళ

● ఆల్మట్టిలో పూర్తి స్థాయిలో నీరు
● ఆహ్లాదాన్ని పంచుతున్న పార్కు
● జూరాలకు కనిపించని వరద
● పెండింగ్‌లో పార్కు నిర్మాణ ప్రతిపాదనలు
● పట్టించుకోని అధికారులు, పాలకులు

● ఆంధ్రజ్యోతి, గద్వాల

కర్ణాటకలో ఆల్మట్టి డ్యాం నీటితో కళకళలాడుతుండగా ఇక్కడ ఉన్న జూరాలకు మాత్రం చుక్క నీరు విడుదల చేయడం లేదు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జూరాల ప్రాజెక్టు కింద ఉన్న రైతాంగం సాగు నీటి కోసం, సందర్శకులు ఆహ్లాదం కోసం ఎదురు చూపులకే పరిమితం కావాల్సి వస్తోంది. జూరాల ప్రాజెక్టు కింద ఐదున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాలి. కానీ ప్రాజెక్టు నిండకపోవడం వల్ల చాలా సార్లు రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయిన సందర్భాలు ఉన్నాయి. జూరాల ప్రాజెక్టు వద్ద పర్యాటకుల కోసం పార్కుల ఏర్పాటు చేయాల్సి ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఆల్మట్టి వద్ద ఉన్న పార్కును చూస్తే బృందావన్ గార్డెన్ ను తలపిస్తోంది. అక్కడ పరిస్థితి అలా ఉంటే ఇక్కడ మాత్రం నీళ్లు లేక, పర్యాటకులకు సరైన సౌకర్యాలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

● పురిటిలోనే ప్రతిపాదనలు

జూరాల ప్రాజెక్టు వద్ద పార్కు నిర్మాణానికి 2008లో 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. పార్కు నిర్మాణానికి రూ.11.50 కోట్ల నిధులు కూడా కేటాయించారు. జూరాల ప్రాజెక్టు కుడి కాలువ కింద 13 ఎకరాల్లో, ఎడమ కాలువ కింద 12 ఎకరాల్లో పార్కు నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు పంపారు. ఇందుకుగాను కుడి కాలువ కింద 13 ఎకరాలు, ఎడమకాలువ కింద 12 ఎకరాల స్థలాన్ని ఇచ్చారు. 2008లో టెండర్ల ప్రక్రియ సమయంలో ఏం జరిగిందో తెలియదు కాని అప్పటి నుంచి ఇప్పటి వరకు జూరాల ప్రాజెక్టు కింద పార్కు నిర్మాణానికి నోచుకోవడం లేదు. టూరిజం శాఖ కూడా ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి వచ్చి పరిశీలించిన పాపానలేదు.

● బృందావన్ గార్డెన్ ను తలపిస్తున్న ఆల్మట్టి పార్కు

ఇదే కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి డ్యాం కింద సుమారు వంద ఎకరాల్లో పార్కులు, నీటి ఫౌంటెన్ లు, బోటింగ్‌లు, అద్భుతమైన కట్టడాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆల్మట్టి ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందడంతో నిత్యం వేలాది మంది సందర్శిస్తున్నారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధ తెలంగాణ ప్రభుత్వం కూడా తీసుకుంటే జూరాల సందర్శకులకు ఆహ్లాదం అందించవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

టూరిజం శాఖకు బదిలీ చేశారు
- ఖగేందర్, జూరాల చీఫ్ ఇంజనీర్

గతంలో జూరాల కింద పార్కు నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేశారు. అవసరమైన నిధులు కూడా కేటాయించారు. అప్పట్లో ఏం జరిగిందో తెలియదు కాని ప్రస్తుతం ఈ స్థలాన్ని టూరిజం శాఖ అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారు. ఈ విషయంపై మరోసారి పరిశీలన జరిపి పార్కు నిర్మాణానికి కృషి చేస్తాం.



ఆల్మట్టిలో నిండుగా ఉన్న నీరు

అంతా.. అయోమయం

● నేటి నుంచి ప్రథమ సంవత్సరం మెడికల్ తరగతులు ప్రారంభం
● పూర్తికాని వసతి గృహ భవన నిర్మాణాలు ● విద్యార్థుల్లో ఆందోళన
● మల్లగుల్లాలు పడుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సోమవారం నుంచి ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి. కానీ వారికి వసతి గృహాల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. దాంతో అవి పూర్తయ్యే వరకు విద్యార్థులకు ఇబ్బందులు తప్పేలా లేవు. జిల్లాలో మెడికల్ కళాశాల గత ఏడాది ప్రారంభమైంది. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నారు. కొత్తగా ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈనెల 5న కౌన్సెలింగ్ నిర్వహించారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో విద్యార్థులు మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఎంపిక చేసుకున్నారు. మొత్తం 132 మంది కళాశాలను ఆప్షన్ పెట్టుకొని ఇక్కడ జాయిన్ అయ్యారు. అందులో ముగ్గురు విద్యార్థులు నాన్ లోకల్ కింద ఆంధ్ర కళాశాలకు వెళ్లిపోయారు. దీంతో మూడు సీట్లు ఖాళీ అయ్యాయి. ఆ తర్వాత మరికొంత మంది స్లైడింగ్‌లో రావడం, వెళ్లిపోవడం చేస్తున్నారు. మొత్తంగా ఆగస్టు 30 నాటికి ఈ కౌన్సెలింగ్ ఉండడంతో మిగిలిన సీట్లు కూడా భర్తీ అయ్యే అవకాశం ఉంది. ఇక్కడ 150 సీట్లు ఉన్నాయి.

నేటి నుంచి తరగతులు ప్రారంభం

గతేడాది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 17 నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. దీంతో వాళ్లు ద్వితీయ సంవత్సరంలోకి వెళ్తారు. కొత్తగా ప్రథమ సంవత్సరంలోకి ప్రవేశాలు పొందిన వారికి నేటి నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. మొదటి 10 రోజులు ఓరియెంటేషన్ తరగతులను నిర్వహించనున్నారు. ఆ తర్వాత థియరీ తరగతులు ప్రారంభం అవుతాయి. వీళ్లంతా ఇక్కడే ఉండి తరగతులకు హాజరు కావలసి ఉంటుంది.

పూర్తికాని వసతి గృహ నిర్మాణాలు

రెండో బ్యాచ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం కావడంతో ఖచ్చితంగా వారు ఉండేందుకు వసతి గృహాలు అవసరం. కానీ కళాశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న హాస్టల్ నిర్మాణం ఇంకా పూర్తికాలేదు. ప్రస్తుతం ప్లాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయి. వాస్తవానికి నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టరుకు సెప్టెంబర్, అక్టోబర్ వరకు భవనాలు పూర్తిచేసి అప్పగించాలని అగ్రిమెంట్‌లో ఉంది. అంతలోపే విద్యార్థులు వచ్చేశారు. దాంతో 150 మంది విద్యార్థులకు ఈ రెండు నెలలు కష్టాలు తప్పేలా లేవు. కనీసం బయట హాస్టల్ లోనైనా ఉందామంటే అంతమందికి సరిపడ హాస్టళ్లు కూడా జిల్లా కేంద్రంలో లేవు. అంతేకాకుండా విద్యార్థులు కళాశాలకు రావడానికి కూడా రవాణా సౌకర్యం భారంగానే అవుతుంది. ఈనేపథ్యంలో మెడికల్ కళాశాల అధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారోననే ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి.

మల్లగుల్లాలు పడుతున్న అధికారులు

ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఎక్కడ వసతి కల్పించాలి? వారికి ఇబ్బందులు కలగకుండా ఎలా చూడాలనే దానిపై మెడికల్ కళాశాల అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రస్తుతం ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థుల హాస్టల్‌లోనైనా ఉంచుదామంటే వారికి సెప్టెంబర్ చివరి వరకు పరీక్షలు ఉన్నాయి. అప్పటి వరకు ఎక్కడైనా హాస్టల్‌లో ఉంచుదామంటే అందుకు సంబంధించిన అద్దె చెల్లించడం, మెస్, రవాణా వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉంది. ఏది ఏమైనా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత మెడికల్ కళాశాల అధికారులపై ఉంది.

బయట హాస్టల్ తీసుకోవలసిందే

ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వసతి గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్టరుపై ఒత్తిడి తెస్తున్నాం. ఈ నెల రోజులు కొంత ఇబ్బందులు ఉంటాయి. వారే స్వంతంగా బయటి హాస్టల్ తీసుకోవాల్సిందే. కొంతమంది జిల్లా కేంద్రానికి చెందినవారు ఉండడంతో వారి బంధువుల వద్ద సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంది. ఈనెలాఖరు నాటికి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తాం.

- డా. సునందిని, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్



వెన్నచేడ్‌లో సీసీరోడ్లు వేస్తున్న దృశ్యం(ఫైల్)

రెండ్రోజులన్నారు.. నెలలైనా ఇవ్వడం లేదు

● సీసీ రోడ్ల బిల్లుల బకాయిలపై బావురుమంటున్న నేతలు
● 1,520 పనులకు రూ.400 కోట్ల నిధులు మంజూరు
● 80 శాతం ఉపాధి, 20 శాతం ఎమ్మెల్యేల డబ్బులతో నిర్మాణం
● జిల్లాలో వందల కోట్ల బకాయిలు
● ఒక్కో చోట ఒక్కో విధంగా మంజూరు

మహబూబ్‌నగర్: ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సీసీ రోడ్లకు నిధులు రాకపోవడంతో పనులు చేపట్టిన నేతలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లాలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు వేశారు. 80 శాతం ఉపాధి, 20 శాతం ఎమ్మెల్యేల నిధులు కలిపి పనులు చేశారు. జిల్లా వ్యాప్తంగా 1,520 పనులకు గాను రూ.400 కోట్ల నిధులను మంజూరు చేశారు. మార్చి 31 నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉండడంతో అధికారులు వెంటపడి చేయించారు. 31 లోగా చేయకపోతే నిధులు ల్యాప్స్ అవుతాయనడంతో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశారు. కొన్ని గ్రామాల్లో ఇసుక దొరకక పోతే ఎక్కువ ధర వెచ్చించి మరీ తెచ్చారు. వారంలో గడువు ముగుస్తుందనగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేశారు. గ్రామాల్లో సర్పంచ్ తో పాటు చోటా, మోటా కార్యకర్తలకు తలా కొంత పనులు అప్పగించారు. ఒక్కో గ్రామానికి రూ.10-20 లక్షలు మంజూరవగా, కార్యకర్తలను సంతృప్తి పరిచేందుకు ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల పనులు అప్పగించారు. పనులు చేసిన వెంటనే డబ్బులు వస్తాయని చెప్పడంతో కార్యకర్తలు అప్పులు చేసి మరీ రోడ్లు నిర్మించారు. ఐదు నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయి బిల్లులు రాకపోవడంతో అప్పులకు మిత్తి పెరిగిపోతోందని వాపోతున్నారు. పనులు చేసుకుంటే నాలుగు పైసలు మిగులుతాయనుకున్న కార్యకర్తలు మిత్తి చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారు. డబ్బులు మరో విడత కూడా మంజూరైనట్లు అధికారులు చెబుతున్నా, ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని మండలాల్లో 25 శాతం, మరొకొన్ని మండలాల్లో 50 శాతం బిల్లులు వచ్చాయి. ఒకే మండలంలో ఒక్కో గ్రామంలో ఒకరకంగా బిల్లులు వచ్చాయి. పనులు ముందు పూర్తి చేసిన వారికంటే వెనుక పూర్తి చేసిన వారికి బిల్లులు రావడం గమనార్హం.

డబ్బులు సకాలంలో ఇవ్వాలి

- నర్సింహులు, సిద్దోటంసర్పంచు, నవాబ్‌పేట



గ్రామాల్లో అభివృద్ధి పేరుతో కాలనీల్లో సీసీరోడ్లు వేయడం సంతోషంగా ఉంది. కానీ వీటికి సంబంధించిన డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సీసీరోడ్లకు సంబంధించిన పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి. నెలలు గడుస్తున్నా డబ్బులు రాకపోవడంతో వడ్డీలు కట్టలేకపోతున్నాం.

వడ్డీలు కట్టలేకపోతున్నాం

- లక్ష్మీనర్సింహ్మారాజు, కొల్లూరు



ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన సీసీరోడ్ల నిర్మాణాలు పూర్తై ఆరు నెలలు గడుస్తున్నా డబ్బులు పూర్తిస్థాయిలో రాలేదు. దీని వల్ల లక్షలాది రూపాయలకు నెల నెల వడ్డీలు కట్టలేకపోతున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి. లేదంటే కాంట్రాక్టర్లకు అప్పులే మిగులుతాయి. నిధుల విడుదల సమస్య ఎక్కడ ఉందో గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.

నెలల గడుస్తున్న బిల్లులు రావడం లేదు

గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల మంజూరు చేసిన సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తయినా డబ్బులు ఇంకా మంజూరు చేయడం లేదు. లక్షల రూపాయలు వడ్డీలకు తెచ్చి, పనులు చేశాం. 50 శాతం మాత్రమే డబ్బులు వచ్చాయి. మిగతావి రాలేదు. ఏం చేయాలో అర్థం కావడం లేదు.

- మక్సూద్, యన్మనగండ్ల

30 శాతమే వచ్చింది



గ్రామంలో అందరం కలిసి రూ.15 లక్షల పనులు చేశాం. ఇప్పటివరకు కేవలం రూ.5 లక్షలు మాత్రమే వచ్చాయి. నిధులు వాపస్ పోతాయని అధికారులు ఒత్తిడి తేవడంతో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశాం. పనిచేసిన రెండ్రోజుల్లో బిల్లులు వస్తాయని చెబితే పూర్తి చేసినం. ఇప్పుడు ఐదునెలలైనా సగం బిల్లులు కూడా చెల్లించలేదు.

- గోపాల్, సర్పంచ్, వెన్నచేడ్

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్ తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



చుక్కలు కలపండి



రంగులద్దండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం

విజయవంతమైన 2వ వారం



ASIAN CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX LANAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
S2 CINEMAS - వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INIARA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	**సినీపోలీస్** మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	**సినీటౌన్** ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	**సినీపోలీస్** మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	**టివోలీ** సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	**సినీపోలీస్** సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	**ఏషియన్** ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇనా ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	**బిగ్‌సినిమాస్** - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	**ఏషియన్** సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	**బిగ్‌సినిమాస్** లియోనియో - శామీర్‌పేట 12.00,5.20,10.40PM	**ఏషియన్** లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	**మీరజ్** శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	**ఏషియన్** శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	**సినీప్లానెట్** ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	**ఏషియన్** గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్ **ఎస్2** సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15

శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | **ముక్తా** ఎ2 సినిమాస్ - గుల్బర్గా | **శెట్టి** మల్టీప్లెక్స్ - గుల్బర్గా | **మీరా** సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న
బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	S2 ఎస్2 సినిమాస్ - వరంగల్
MIRAJ మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00	SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30	కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN ATTAPUR 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN MULTIPLEX కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN CINE SQUARE ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
BIG Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis CCPL - MALKAJGIRI - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI SECUNDERABAD 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
MIRAJ మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN CINE SQUARE - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
S2 ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

తొమ్మిదేళ్ల తర్వాత గోల్డ్ కప్ పోటీలకు

జిల్లా నుంచి ప్రాతినిథ్యం

- మొహినుద్దౌలా గోల్డ్ జిల్లా క్రికెట్ క్రీడాకారుల ఎంపిక
- ఎంపికైన షాఖీర్‌ఖాన్ , ఖయ్యూంలకు మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో అభినందన



గోల్డ్ కప్ పోటీలకు ఎంపికైన షాఖీర్‌ఖాన్ , ఎండీ ఖయ్యూంలను అభినందిస్తున్న హెచ్‌సీఏ కార్యదర్శి రాజశేఖర్

మహబూబ్‌నగర్ క్రీడలు : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆల్‌ఇండియా కోరమాండల్ కింగ్ మొహినుద్దౌలా గోల్డ్ కప్ పోటీలు ఈ నెల 22నుంచి 31వరకు నిర్వహించనున్నారని, ఈ సిరీస్‌లో తెలంగాణ కాంపైయిండ్ జట్టు తరపున ఆడేందుకు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపికైన షాకీరఖాన్ , ఎండీ ఖయ్యూంలను పూలమాల, శాలువాలతో అభినందించి బ్యాట్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం ఈ పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఇన్నేళ్లకు మళ్లీ గోల్డ్ కప్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. వీరిద్దరు మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మ్యాచ్ లో 100 పరుగులు చేసిన, 5 వికెట్లు తీసి ప్రతిభ కనర్చిన డీహెచ్ సీఏ మంచి గుర్తింపు వస్తుందని వెల్లడించారు. ఉపాధ్యాయులు ఉదేశ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్, సలహాదారు టి.సురేష్‌కుమార్‌లు మాట్లాడుతూ క్రికెట్ టోర్నీలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఇందుకు సంబందించి పది జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని వెల్లడించారు. గ్రూప్ (ఏ) తరపున జిల్లా క్రికెట్ క్రీడాకారులు ఆడుతారని తెలిపారు. ఈ నెల 22 నుంచి 31 వరకు ఈ మ్యాచ్ లు జరుగుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో కోచ్ లు అబ్దుల్లా, కిష్టయ్య, మన్నన్ లతోపాటు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు

- మంత్రి లక్ష్మారెడ్డి
- జకినాలపల్లి, జగబోయిన్ పల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభం
- తండాల్లో డిసెంబర్ నాటికి సీసీ రోడ్లు పూర్తి చేస్తాం
- తుర్కచెరువు అభివృద్ధికి హామీ
- పాలమూరు-రంగారెడ్డిపై ప్రతిపక్షాల అనవసర రాద్ధాంతం



గ్రామస్థులకు నీటి క్యాన్లను పంపిణీ చేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి



జగబోయిన్‌పల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న లక్ష్మారెడ్డి

ఊర్కొండ: రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జకినాలపల్లి గ్రామంలోని జకినాలపల్లి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జకినాలపల్లి సేవా సంఘం ఆధ్వర్యంలో 300 మందికి మంచి నీటి క్యాన్లను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో కోటి మొక్కలను నాటే కార్యక్రమం జోరుగా సాగుతున్నదని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయొచ్చని హరితహారం కార్యక్రమంతో రుజువైందన్నారు. కల్యాణలక్ష్మి, షాదిముబారక్ లాంటి ఎన్నో పథకాలతో ప్రభుత్వం అన్నివర్గాలకు మేలు చేస్తోంద న్నారు. గ్రామంలో సీసీరోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రైతులు సహకరిస్తే తుర్కచెరువును అభివృద్ధి పర్చేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అమ్మపల్లితండా, ఠాగూర్ తండాలకు బీటీరోడ్లు మంజూరు చేస్తానన్నారు. తండాల్లో సీసీ రోడ్ల నిర్మాణం డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్‌పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పపహాడ్‌లో మిషన్ భగీరథ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. జగబోయిన్ పల్లిలో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి ప్రారంభించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుతో రాంరెడ్డిపల్లి, బొమ్మరాశిపల్లి, వేముల, గిరిజన తండాలకు లోవోల్టేజీ సమస్య తీరుతుందన్నారు. జగబోయిన్ పల్లి నుంచి రాంరెడ్డిపల్లి వరకు మొరం వేయాలని అధికారులను ఆదేశించారు.

అధికారుల పనితీరుపై ఆగ్రహం

జకినాలపల్లిలో రోడ్డుపై పారుతున్న మురుగును చూసి పంచాయతీ కార్యదర్శిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మరుగుదొడ్లు, కాల్వల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండేలా గ్రామస్థులను చైతన్యపర్చాలని సూచించారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం పద్ధతి కాదని చురకలు అంటించారు. కార్యక్రమంలో ఎంపీపీ దీపా గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు హైమా వతిబాల్ రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్య క్షుడు గిరి నాయక్, తహసీల్దార్ రాంరెడ్డి, ఎంపీడీఓ కుమార స్వామి, ఏఈ రాంప్రసాద్, డీఈ విద్యాసాగర్, జకి నాలపల్లి సర్పంచ్ ప్రమీళమ్మ, జగ బోయిన్‌పల్లి సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, శంకర్, శేఖర్, జకినాలపల్లి సేవా సం ఘం సభ్యులు అనిల్, శ్రీకాంత్, రాములు పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యం వల్లే పనుల్లో జాప్యం



ఆక్విడెక్ట్ పనులను పరిశీలిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

మిడ్జిల్: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి కొందరు, పనులపై అవగాహన లేక మరికొందరు విమర్శలు చేస్తున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులన్నీ పెండింగ్‌లో ఉన్నాయని, టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామని అన్నారు. మండలంలోని చిల్వేర్ గ్రామ పంచాయతీ రెడ్డిగూడ శివారులో దుందుబీవాగుపై నిర్మిస్తున్న ఎంజీకే ఎల్ఐ అక్విడెక్ట్ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. దుందుబీవాగుపై నిర్మిస్తున్న అక్విడెక్ట్ పనులను వారంరోజుల్లో పూర్తిచేయాలని, ఆవంచ బ్రిడ్జి నిర్మాణాన్ని ఈనెల చివరినాటికి పూర్తిచేయాలని లేకపోతే బిల్లులు నిలిపివేస్తామని అధికారులను హెచ్చరించారు. అక్కడి నుంచే ఆయన కాంట్రాక్టర్‌తో ఫోన్ లో మాట్లాడారు. తర్వాత అక్కడే ఉన్న కేఎల్ఐ డిప్యూటీ లోకిలాల్, మధుకాన్ డైరెక్టర్ మహమ్మద్‌షఫీ, ఏపీఎం మురళికృష్ణలతో పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట జడ్పీటీసీ హైమావతిబాల్‌రెడ్డి, ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్, టీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్, ఎంపీటీసీ సురేందర్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కవులు కళాకారుల పాత్ర గొప్పది

- భాష, సంస్కృతి గురించి అందరూ తెలుసుకోవాలి
- రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



కవి సమ్మేళనంలో సన్మానం పొందిన జిల్లా కవులు

కందనూలు : తెలంగాణ ఉద్యమంలో కవులు కళాకారుల పాత్ర గొప్పదని రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కవి సమ్మేళనాలు నిర్వహించేందుకు తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు. జాగృతి ఆధ్వర్యంలో కాళోజీ-జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీఎన్ రెడ్డి సేవాసదన్‌లో ఆదివారం జాగృతి జిల్లా అధ్యక్షురాలు మిర్యాల పావనిరెడ్డి అధ్యక్షతన కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కవి డాక్టర్ కపిలవాయి లింగమూర్తిని ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గోసను కవులు, కళాకారులు, ఆటాపాట, పద్యాల ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేశారన్నారు. ఆంధ్రపాలకులు తెలంగాణలో కవులు లేరని ఆరోజుల్లో అవహేళన చేశారన్నారు. తెలంగాణ సాహిత్యాన్ని కవులను అణగదొక్కేందుకు తొలిదశ ఉద్యమంలో పాలమూరి జిల్లావాసి సురవరం ప్రతాపరెడ్డి కవిత్వాలు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో దోహదపడ్డాయన్నారు. నైజాం నిరంకుశ పాలనలో కవి సమ్మేళనాలు నిర్వహిస్తే ఆనాటి రాజాకార్లు మండపాలకు నిప్పంటించినా మన కవులు అదే పరిసర ప్రాంతంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఏప్రాంతంలో లేనంతగా కవుల సంపద రాష్ట్రంలో ఉందన్నారు. తెలంగాణ పితామహుడు జయశంకర్ సార్ తెలంగాణ కోసం పోరాడిన సందర్భాలను వివరించారు. జాగృతి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాళోజీ-జయశంకర్‌సార్‌ల జన్మదినాన్ని పురస్కరించుకొని కవి సమ్మేళనాలు నెల రోజుల పాటు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. కవి సమ్మేళనాలతో ఎంతో మంది కవులు తమ కవిత్వాలతో వెలుగులోకి వస్తున్నారని తెలిపారు. మన ఊరు, బాల్యం, జీవనవిధానం, వృత్తులు, భాష, సంస్కృతి, కళలు, ప్రకృతిని కవిత్వాల ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 101 మంది కవులు తమ కవిత్వ ప్రతిభను ప్రదర్శించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో జీవితాలను త్యాగం చేశారని, వారి సేవలను ఎన్నటికీ మరువరాదన్నారు. కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి, కార్యదర్శి కృష్ణారెడ్డి, సాహితి విభాగం కన్వీనర్ వేముల నారాయణ, మహిళా కన్వీనర్ స్వాతిరెడ్డి, యూత్ కన్వీనర్ మోహనమూర్తి, స్థానిక నాయకులు ధర్మరాజు, రోజా, గోరటి రామకృష్ణ, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ విజితారెడ్డి, జిల్లా కవులు రమేష్‌బాబు, వనపట్ల సుబ్బయ్య, నిరంజన్‌లు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే మంచి ఫలితం

- నీట్ పరీక్ష శిక్షణ నిపుణుడు నకిరెకంటి శ్రీనయ్య
- విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వాలనే రిషి అకాడమీ
- అకాడమీ చైర్మన్ చంద్రకళవెంకట్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రీనయ్య

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: విద్యార్థులు అనుకున్న లక్ష్యం కోసం ఇష్టంతో కష్టపడి చదివితే మంచి ఫలితం వస్తుందని, తాము ఎంచుకున్న లక్ష్యం కోసం ఇష్టపడి చదవాలని నీట్‌పరీక్ష శిక్షణ నిపుణుడు నకిరెకంటి శ్రీనయ్య అన్నారు. రిషి మెడికల్, ఐఐటీ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్‌లో నీట్-2018 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు శ్రీనయ్య ముఖ్య అతిథిగా హాజరై, పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీట్ పరీక్ష రాసే విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ముఖ్యంగా భౌతిక, రసాయన శాస్త్రాలలో ఎక్కువ మార్కులు సాధించే విధంగా విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. అకాడమీ డైరెక్టర్ చంద్రకళవెంకట్ మాట్లాడుతూ తాము ప్రారంభించిన మొదటి ఏడాదిలోనే మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. కార్యక్రమంలో అకాడమీ సలహాదారు ఎస్.వెంకటయ్య, డైరెక్టర్ కృష్ణారావు, ప్రవీణ్, ప్రైవేటు స్కూల్స్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ అకామడీ ఇన్ చార్జి వేణు, ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.